జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :197 పేజీలు 8 వెల : 5 డిసెంబర్ 28 శనివారం 2024

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

**అమరావతి:** విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుత ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల
ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది.
ఞాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా,

మిగతా 2లో






## విద్యుత్ ఛార్జీలపై వైసీపీ పోరుబాట

అమరావతి: కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటను నిర్వహించింది. చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపిస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. రాష్ట్రప్రజలపై రూ. 15 వేల కోట్ల అదనపు భారం మోపిందని ఆరోపించింది. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరిలో మాజీ మంత్రి రోజా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబు ష్యురిటీ.. బాదుడు గ్యారంటీ అన్నట్లుగా చంద్రబాబు పాలన ఉందని విమర్శించారు. ఓటేసిన ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం కాటేస్తుందని ఆరోపించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసనలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, ఎన్నికలకు ముందు మాటలకు ఇప్పటి చేతలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు తగ్గించాలని రైతులు డిమాండ్ చేస్తే వారిపై కాల్పులు జరిపిన ఘనుడు చంద్రబాబు అన్ని ఆరోపించారు.

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

ఆయన మరణం దేశానికి తీరని లోటు
భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన చంద్రబాబు



2లో..



2లో..

తిరుమలలో తెలంగాణ పట్ల
## నిర్లక్ష్యం
మంత్రుల సిఫార్సుల బేఖాతర్
అప్పట్లో పొరపాటున శ్రీశైలం కోల్పోయాం
మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
హైకోర్టులో విచారణ..31కి వాయిదా

2లో..



## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం



2లో..



2లో..

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి

వాయిదా వేసిన కోర్టు
వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

## మన్మోహన్‌కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
ఘనంగా నివాళి అర్పించున్న కెటిఆర్ బృందం
కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం

2లో..



## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ



2లో..

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# మన్మోహన్‌కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం



**హైదరాబాద్:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో
తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమాజానికి
అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

## జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్:** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్– 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ –2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ –1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.
ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారుఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

### ఆయన మరణం దేశానికి తీరని లోటు

### భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన చంద్రబాబు



**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని.. అనేక పదవులను సమర్థంగా నిర్వహించారని చెప్పారు.భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు.. కానీ, ఆయన భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు. ఢిల్లీలోని మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు.. మన్మోహన్ లేని లోటు ఎవరూ పూడ్చలేరన్న ఆయన.. ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, యూజీసీ చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు.. దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచారని గుర్తుచేశారు..ఇక, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి దశ దిశను రూపొందించారు మన్మోహన్ అని కొనియాడారు చంద్రబాబు నాయుడు.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్టీఐ చట్టం, నరేగా, ఆధార్ లాంటి ఎన్నో పాలసీలు తీసుకొచ్చారు.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఉన్నతమైన పదవుల్లో పనిచేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్.. ఆయన మంచి రాజకీయ నాయకుడన్న చంద్రబాబు.. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు.. ఆయన లేకపోవడం దేశానికి తీరని లోటు.. బాధాకరం అంటూ చంద్రబాబు నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు.. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రధాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

**హైదరాబాద్:** నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్
హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి




న్యూఢిల్లీ: భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.
92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు
. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# తిరుమలలో తెలంగాణ పట్ల నిర్లక్ష్యం

**శ్రీశైలం:** తిరుమలలో తెలంగాణ భక్తులు జరుగుతున్న అసౌకర్యం, అవమానాలపైతెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు.తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని మంత్రి కోరారు.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు



హైదరాబాద్: ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

సంపాదకీయం

# పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో

స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జివిస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. ద్యోల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి- మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.




## సంక్రాంతి సెలవులపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ..!

అమరావతి, ఉదయం న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు జనవరి 10నుంచి 19వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని ఎస్ సి ఇ ఆర్ టి, డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2024-25విద్యా క్యాలెండర్ ప్రకారమే సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో స్కూళ్లకు స్థానికంగా సెలవులు ఇచ్చినందున ఈసారి 11-15 లేదా 12%-%16 తేదీల్లో సంక్రాంతి సెలవులు ఉంటాయని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవకే నా జీవితం

**దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి,**

**మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ,**

**నియోజవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి చూపిన రాజకీయ మార్గంలో నా అడుగులు,**

**పదవులపై ఏనాడు ఆశపడలేదు**

**చంద్రబాబు నాయుడు,లోకేష్ లు ఏ పదవి ఇచ్చినా దాని కి న్యాయం చేస్తా**

**మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

బద్వేలు ఉదయం ప్రతినిధి



సాధారణంగా రాజకీయ నాయకులు పదవులపై ఆశలు పెంచుకొని ప్రజలతో ఓట్లు వేయించుకొని పదవులువచ్చాక ప్రజల కష్టాలను మర్చిపోతారు.కానీ బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి నేర్పిన రాజకీయ బాటలో నిరంతరం అట్లూరు మండలం బద్వేల్ మండలం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తూ సత్యం, ధర్మం, నీతి నిజాయితీగా రాజకీయం చేస్తున్నాడు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి దేనిలో లేదని ఆయన అన్నారు. నేను గత కొన్ని సంవత్సరాల నుండి అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీలలో మరియు బద్వేల్ పట్టణంలోని కొన్ని వార్డులలో నీ ప్రజలకు సేవలు అందిస్తున్నాను అని ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుపేదకుటుంబాలకు,అనారోగ్య బాధితులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పార్టీ ఇంచార్జ్ నేతృత్వంలో పరిష్కారం చేసుకుంటున్నామని, పెన్నన్లు గ్రామాల్లో రోడ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అట్లూరు మండలం లో ఉన్న రైతులు పంటలను కాపాడుకునేందుకు చెరువులకు నీటిని అందించుటకు తెలుగు గంగకాలవ రిపేర్లు మరమ్మత్తులు కాలువ నిర్మాణాలకు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 1000 వీధిలైట్ల కోసం సొంత నిధులు వెచ్చించడం ఇలా నేను ఏ పని చేసినా ప్రజలతో ఎలాంటి పైసలు ఆశించకుండా వాళ్ల పనుల కోసం నా వ్యక్తిగత డబ్బులను ఖర్చు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కృషి ఇన్ఫ్రాటెక్ కంపెనీలో సుమారు రెండువేల మందికి పైగా జీవనోపాధి కల్పించడం జరిగిందని, కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య ఉందని నా దృష్టికి రావడంతో 4మంచినీటి ప్లాంట్లకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటివి ఎన్నో ముఖ్యమైన పనుల కోసం నిరంతరం ప్రజలకు విజయమ్మ, రితిష్ రెడ్డి ల అండతో నేను సేవ చేయడానికి ముందు ఉంటానని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. నా సొంత డబ్బులతోనే 50 కి పైగా నూతన దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. వీరారెడ్డి విజయమ్మ రితీష్ రెడ్డి నేర్పిన రాజకీయంలో నేను ఉన్నన్ని రోజులు ప్రజలకు నిరంతరం సేవకుడినిగా సేవలు అందిస్తూ ఉంటానని ఆయన తెలిపారు. అదేవిధంగా నా కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబు నాకు ఎలాంటి పదవి ఇచ్చినా దానికి సంపూర్ణ న్యాయం చేస్తానని ఆయన అన్నారు. గత 32 సంవత్సరాల నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు రితీష్ రెడ్డిల చూపిన మార్గంలో నీతి నిజాయితీతో ప్రజలకు సేవలు అందించడానికి కారకులు కావున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మునుముందు రాజకీయాల్లో వారి ఆశీర్వాదం నాపై ఉండాలని ఆయన కోరారు.

**"క్రియాశీల నాయకులు సూర్యనారాయణ రెడ్డి"**

మంచూరు సూర్యనారాయణ రెడ్డికి కులమత బేధాలు ఉండవని ఆయన వాటిని పక్కన పెట్టి మనుషులందరూ సమానం అని చూసే వ్యక్తి మంచూరు సూర్యనారాయణ రెడ్డి అని మా అట్లూరు మండలానికి ఆయన గత కొన్నిసంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి సహకారంతో సేవలందిస్తున్నారని, రాజకీయ మార్గంలో వారు సహనం ఓర్పుతో ప్రజల మధ్య లో ఉంటూ ప్రజల సమస్యల్లో లీలమై సమస్యలను పరిష్కరిస్తున్నాడని ఆయన కష్టానికి సరైన ఫలితం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టాలను, రైతుల కష్టాలను మంచూరు సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే తక్షణమే పరిష్కారం చేసే వారని మా బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలందరూ దివంగత వీరారెడ్డిని, మాజీ ఎమ్మెల్యే విజయమ్మను, రితీష్ రెడ్డిని, మంచూరు సూర్యనారాయణ రెడ్డిలని ఒక దేవుడిలా కొలుస్తారని ఇలాంటి నాయకులు రాజకీయాల లోఎల్లకాలం ఇలాంటి మంచి నాయకులు ఉండాలని తెలిపారు.అదేవిధంగా అట్లూరు మండలం ,బద్వేల్ పట్టణం ల లో గ్రామ ప్రజల సమస్యల్లో భాగంగా పంచుకొని గ్రామాలకు ప్రజలకు వెన్నుముకగా నిలిచిన లాంటి మంచి నాయకుడు మా గ్రామాల మధ్యన ఉన్నందుకు మేము ఎంతో పుణ్యం చేసుకున్నామని అట్లూరు మండలం, బద్వేల్ పట్టణ ప్రజలు అంటున్నారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డికి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నేర్పిన రాజకీయంలో వారితోపాటు అడుగులు వేస్తూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి కష్టాన్ని గుర్తించి త్వరలోనే మంచి పదవి ఇవ్వాలని నియోజవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , అలాగే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రిలోకేష్ బాబుల కూటమి ప్రభుత్వానికి బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కోరారు

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక -2024

పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



2024 సంవత్సరంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6233 కేసులు నమోదైనాయి2023 సంవత్సరంలో 5931 కేసులు నమోదైనాయి, ఈ సంవత్సరం 5% నేరాలు పెరిగాయి.

ఈ సంవత్సరం 25 మర్డర్ కేసులు నమోదైనాయి, 2023 సంవత్సరంలో 13 కేసులు నమోదైనాయి. ఈ సంవత్సరం దొంగతనాల కేసులు 709 కేసులు నమోదైనాయి, దొంగలించబడిన సొత్తు 31,097,968 రికవరీ శాతం 40%, 2023 సంవత్సరంలో 670 కేసులు నమోదైనాయి దొంగలించబడిన సొత్తు 37,385,833 రికవరీ 43% సత్తు రికవరీ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కేసుల డిటెక్షన్ పర్సంటేజ్ 60% చేయడం జరిగింది.ఈ సంవత్సరం 91 పోక్సో కేసులు నమోదైనాయి, 2023 సంవత్సరంలో 89 కేసులు నమోదైనాయి, ఈ సంవత్సరం రేప్ కేసులు 75 నమోదైనాయి, 2023 సంవత్సరంలో 73 కేసులు నమోదైనాయి, ఈ సంవత్సరం 9 చైన్ స్నాచింగ్ కేసులు నమోదైనాయి, 2023 సంవత్సరంలో 5 కేసులు నమోదైనాయి,

ఈ సంవత్సరం 655 రోడ్డు ప్రమాదాలు కేసులు నమోదైనాయి, 283 మంది చనిపోవడం జరిగింది, 561 మంది గాయస్తులైనారు, 2023 సంవత్సరంలో 540 కేసులు నమోదైనాయి, 260 చనిపోవడం జరిగింది, 480 మంది గాయస్తులైనారు. ఈ సంవత్సరం మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 12,681 కేసులు నమోదు చేసి, 45 మందిని జైలు శిక్ష విధించడం జరిగింది.

2023 సంవత్సరంలో 9713 కేసులు నమోదు చేసి, 28 మందిని మందికి జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ సంవత్సరం 40 గంజాయి కేసులు నమోదైనాయి, 2023 సంవత్సరంలో 14 గంజాయి కేసులు నమోదైనాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాల గురించి గ్రామాలలో పట్టణాలలో 156 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పాన్ షాప్స్, కిరాణా షాప్, టీ కొట్లలో ఇతర అనుమానిత బహిరంగ ప్రదేశాలలో డాగ్స్ స్క్వాడ్ ద్వారా 162 ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రాజీవ్ రహదారిపై అతి వేగంగా వెళ్లే వాహనాలపై స్పీడ్ లేజర్ గన్ ద్వారా ఈ సంవత్సరం 43,594 కేసులు నమోదు చేసి 45,076,390 జరిమానా విధించడం జరిగింది. 2023 సంవత్సరంలో 86,533 కేసులు నమోదు చేసి 8,95,27,414 జరిమానా విధించడం జరిగింది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులలో నేరస్థులకు 48% శిక్షలు విధించడం జరిగింది. 2023 సంవత్సరంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులలో నేరస్థులకు 47% శిక్షలు విధించడం జరిగింది.ఈ సంవత్సరం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై రవాణా చేసే వారిపై 219 కేసులు నమోదు చేసి 412 మందిని అరెస్టు చేయడం జరిగింది. 2023 సంవత్సరంలో ఎలాంటి కేసులు నమోదు చేయలేదు.

క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసు ఈ సంవత్సరంలో క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులు 562 నమోదైనాయి. 2023 సంవత్సరంలో 537 కేసులు నమోదు చేయడం జరిగింది.199 సైబర్ కేసులు నమోదైనాయి, 69,61,586 డబ్బులు ఫ్రిజ్ చేయడం జరిగింది, 2023-2024 సంవత్సరాలు కలుపుకొని 80,58,718, డబ్బులను సంబంధిత బాధితులకు చట్ట ప్రకారం బాధితుల యొక్క అకౌంట్లకు రిఫండ్ చేయడం జరిగింది. మరియు సైబర్ నేరాల గురించి పోలీస్ అధికారులు సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ సంవత్సరంలో జూదం పేకాట ఆడిన వారిపై 80 కేసులు నమోదు చేసి 511 మందిని అరెస్టు చేసి 17,34,968 రూపాయలు సీజ్ చేయడం జరిగింది.

2023 సంవత్సరంలో 26 కేసులు నమోదు చేసి 162 మందిని అరెస్టు చేసి 8,51,895 రూపాయలు సీజ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం డయల్ 100 కాల్స్ 41,582ఈ సంవత్సరం ఎంక్వయిరీ చేసిన పాస్పోర్టు 9255.ఈ పెట్టి కేసులు, మరియు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించే వారిపై నమోదు చేసిన కేసుల వివరాలు, చిన్నచిన్న తప్పులు ఉన్నప్పుడే వాటిని కట్టడి చేస్తే పెద్ద నేరాలు జరిగే అవకాశం ఉండదు, పెద్ద నేరాలు జరగకుండా నివారించడానికి ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ పెట్టి కేసు ద్వారా నేర ప్రవృత్తిని తగ్గించవచ్చు ఈ సంవత్సరం 3,150 ఈపెట్టి, కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించే వారిపై 1421 కేసులు నమోదైనాయి.

ఈ సంవత్సరంలో ప్రభుత్వం నిషేధించిన గుట్కా పాన్ పరాగ్ జర్దా ఇతర వాటిపై 32 కేసులు నమోదైనాయి. 2023 సంవత్సరంలో ఎలాంటి కేసులు నమోదు కాలేదు.ఈ సంవత్సరంలో నకిలీ, మరియు కల్తీ విత్తనాలపై 3 కేసులు నమోదైనాయి. 2023 సంవత్సరంలో 1 కేసు నమోదయింది. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై రైట్ చేసి 404 కేసులు నమోదు చేయడం జరిగింది. 2023 సంవత్సరంలో 369 కేసులు నమోదు చేయడం జరిగింది.ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్డెన్ అండ్ సెర్చ్ ద్వారా ప్%శా% ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ 19 నిర్వహించడం జరిగింది.

2023 సంవత్సరంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించలేదు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన టెక్నాలజీ సి ఈ ఐ ఆర్, ద్వారా పడిపోయిన ఇతరులు దొంగలించిన సెల్ ఫోన్స్ ఈ సంవత్సరం 1369 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. 2023 సంవత్సరంలో 293 ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా ఈ సంవత్సరంలో 21,249, కేసులు పరిష్కరించడం జరిగింది. 2023 సంవత్సరంలో 6,790 కేసులు పరిష్కరించడం జరిగింది.ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు ఇతర అత్యవసర ఆపరేషన్ సమయాలలో చికిత్స పొందుతున్న వారికి వెంటనే స్పందించిన 351 యొక్క మంది పోలీస్ అధికారులు సిబ్బంది బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ట్రాఫిక్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన వాహనదారులపై ఈ సంవత్సరం 3,45,816 కేసులు నమోదు చేయడం జరిగింది. 2023 సంవత్సరంలో 4,89,016 కేసులు నమోదు చేయడం జరిగింది.ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి 145 కేసులు నమోదు చేయడం జరిగింది. 2023 సంవత్సరంలో 11 కేసులు నమోదు చేయడం జరిగింది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 499 గ్రామపంచాయతీలలో 5 మున్సిపాలిటీలలో నేను సైతం, మరియు కమ్యూనిటీ ద్వారా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తుల, సహాయ సహకారాలతో 7245 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, సీసీ కెమెరాలు ద్వారా వివిధ రకాల 58 కేసులను ఛేదించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో 18 సంవత్సరాల లోపు పిల్లలు అఘాయిత్యాలకు గురైతే భరోసా సెంటర్ ద్వారా మహిళలకు మరింత సత్వరమైన సేవలు అందించడం, భరోసా కల్పించడం జరుగుతుంది. స్నేహిత మహిళ సపోర్ట్ సెంటర్ లో మహిళలు ఇంట్లో బయట వేధింపులకు గురిఅయిన భార్య భర్తలకు మరియు కుటుంబ సభ్యులకు 866 కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలికల మరియు మహిళల రక్షణ గురించి 3 షీటీమ్స్ ద్వారా మహిళల బాలికల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, ఈవిటీజింగ్, సమాజ రుగ్మతల గురించి, ప్రభుత్వ కళాశాలలో మరియు స్కూళ్లలో బస్టాండ్లలో తదితర ప్రాంతాలలో 337 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మహిళ పోలీస్ స్టేషన్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లో 595 దరఖాస్తులు రాగా భార్య భర్తలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి 577 దరఖాస్తులను పరి

ష్కరించడం జరిగింది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో కనువిప్పు కళాబృందం కార్యక్రమము ద్వారా మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, వరకట్నం మరణాలు తదితర సమాజ రుగ్మతల గురించి 174, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పోలీస్ కమిషనరేట్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధించడం జరిగింది. మరియు దానిని పకడ్బందీగా అమలు పరచడం జరుగుతుంది.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో, కమిషనర్ కార్యాలయంలో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయడం జరిగింది. దానిని ప్రతిరోజు మానిటర్ చేయడం జరుగుతుంది.

# వార్షిక తనిఖీల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి వి.సతీష్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలిగ్రామాలను తరచుగా వీపిఓ లు సందర్శించాలి. నిజాయితీగా విధులు నిర్వహించడం చాలా ముఖ్యంప్రజల ధనమాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి ప్రతి దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడాలి.
పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు.
పోలీస్ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
రిసెప్షన్ వర్టికల్లో పిటిషన్ మేనేజ్మెంట్ను డాటా ఎలా ఎంట్రీ చేస్తున్నారు అడిగి తెలుసుకుని ఆన్లైన్లో పరిశీలించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్, మాట్లాడుతూ. అంకిత భావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు, నమోదవుతున్న కేసుల గురించి మరియు కేసుల పనితీరును పరిశీలించారు. దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచుగా కేడీలు డీసీలు సస్పెక్ట్ లను పై నిఘా ఉంచాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకొని నిఘా ఉంచాలని తెలిపారు.
పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డ్స్ ను ఫైల్స్ ను పరిశీలించారు.
సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ను వచ్చే







ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. వివిధ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్ట ప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని తెలిపారు.
కేటాయించిన విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు వార్డులను గ్రామాలను తప్పకుండా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు.
సిద్దిపేట పట్టణం కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాంలో విధులు నిర్వహించాలని తెలిపారు. రైతు బజార్ ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.
డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు.
కేడీలు,డిసీలు,సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.

## అమరావతి కి రైల్వే లైన్ ఫోకస్ పెట్టిన ఏపీ సర్కార్..!

**అమరావతి, ఉదయం న్యూస్**

ఏపీలో అమరావతి రైల్వే లైన్ ఏర్పాటు పై ఏపీ సర్కార్ ఫోకస్ పెంచింది అమరావతి కొత్త రైల్వేలైన్ ఏర్పాటుకు భూ సేకరకణ కోసం గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతిపాదిత భూ సేకరణపై ఏమైనా అభ్యంతరాలుంటే జనవరి 16వ తేదీలోపు తెలపాలని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరువరకు నిర్మించే నూతన రైల్వేలైను కోసం 297 ఎకరాల భూమిని సేకరించనున్నారు.




## ఎంపీ హెల్మెట్ ఏడా.. ఏపీలో కనిపించని హైకోర్టు ఆదేశాలు..?

**కాకినాడ, ఉదయం న్యూస్**

సామాన్యుడికి ఒక రూల్.భాద్యత గల ఎంపీ కి ఒక రూల్ మన వాళ్ళు చేస్తే ఆహా ఓహో అదే వేరే వాళ్ళు చేస్తే లాబో దిబో,హెల్మెట్ కచ్చితం అని హైకోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నా కూడా లెక్క చేయని కాకినాడ జనసేన ఎంపి ఉదయ్.నడి రోడ్డు పై సినీమా సాంగ్స్ తో రీల్స్ప్రశ్నిస్తే ఏం పీక్కుంటారో పిక్కోండి అని జనసేనా నాయకులు, కార్యకర్తలు అసభ్యంగా పోస్టు.



## నా వల్ల తప్పు జరిగితే హెూంగార్డు కైనా సారీ చెబుతా: సీవీ ఆనంద్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఇటీవల నేషనల్ మీడియా పై పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తీవ్ర వ్యాఖ్యలు
సంధ్య థియేటర్ ఘటనకు మద్దతిస్తున్నారంటూ విమర్శలు,సీవీ ఆనంద్ పై నేషనల్ మీడియా ఆగ్రహం
క్షమాపణ చెప్పిన సీవీ ఆనంద్




హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల జాతీయ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. సంధ్య థియేటర్ ఘటనకు నేషనల్ మీడియా సంస్థలు మద్దతిస్తున్నట్టుగా ఉందని ఆయన అసహనం వెలిబుచ్చారు. అయితే తన వ్యాఖ్యల పట్ల సర్వత్రా విమర్శలు రావడంతో ఆయన క్షమాపణ చెప్పారు.
దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ చేసిన తప్పును అంగీకరించడం గొప్ప విషయమని, అదే మిమ్మల్ని ప్రత్యేకమైన వ్యక్తిగా నిలబెట్టిందంటూ సీవీ ఆనంద్ ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. నరేశ్ అనే వ్యక్తి చేసిన ఆ ట్వీట్ ను సీవీ ఆనంద్ రీట్వీట్ చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడైనా నేను తప్పు చేశానని భావిస్తే నా హెూంగార్డు కైనా సరే క్షమాపణ చెప్పేందుకు వెనుకాడను. ఈ గుణం నాలో చిన్నప్పటి నుంచి ఉంది. బహుశా క్రికెట్ ఆడడం వల్ల వచ్చి ఉంటుంది. క్రికెట్ ఆడడం అనేది నన్ను మెరుగైన వ్యక్తిగా మలిచింది. నా అహాన్ని వదిలేయడం ద్వారా నేను అందరిలో ఒకడిగా ఉండాలనుకుంటాను. ఓ వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా మలిచేందుకు జట్టుగా ఆడే క్రీడలు చాలా ముఖ్యమని భావిస్తాను. కానీ కార్పొరేట్ తరహా విద్యా వ్యవస్థలో ఇటువంటి అవకాశం లేకుండా పోవడం దురదృష్టకరం అని సీవీ ఆనంద్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ ప్రత్యేక పాత్ర పోషించారు

భారతదేశ ఆర్థిక అసమాన్యుడు అస్తమించడం దేశానికి తీరని లోటుMLA మేఘా రెడ్డితెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్ర బిల్లును ఆమోదింపజేసిన ఆర్థిక అసమాన్యుడు..భారతదేశ ఆర్థిక స్థిరత్వం కోసం ఎన్నో మహత్తరమైన పథకాలను రూపొందించిన మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హస్తమయం దేశానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారు పేర్కొన్నారుశుక్రవారం హైదరాబాదులోని మాదాపూర్ లో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే దివంగత



మాజీ ప్రధాని మన్మోహన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా.33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగినాయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారుఎన్నో ఆర్థిక సంస్కరణలు, చేపట్టి భారతదేశ అభ్యున్నతికి, దేశ ఆర్థిక పురోగతికి నిబద్ధతగా పాటుబడిన గొప్ప నాయకుడని ఆయన ప్రశంసించారు ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు

## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా బద్వేల్ లో వైసిపి నిరసన ప్రదర్శన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా బద్వేల్ పట్టణంలో అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏడికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి సుధా, చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, కూడా మాజీ చైర్మన్ గురు మోహన్, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, పులి సునీల్ కుమార్, సగర నాయకులు బంగారు శీనయ్య, ఆదిత్య రెడ్డి, చౌదరి సుబ్బారెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సాయి కృష్ణ, సరిటాల మౌలాలి, బిజ్జం రమణ, సింగ సాని శివయ్య తదితర వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేశారు.




## మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ కు బద్వేల్ లో వైసిపి నాయకుల ఘన నివాళ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

నిరాడంబరమైన మూలాల నుండి ఎదిగి గొప్ప ఆర్థిక వేతగా ఇది ఆర్థిక మంత్రిగా సహాబి వేదం ప్రభుత్వ పదవులలో పనిచేసే సంవత్సరాలుగా మన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేసుకున్న ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ. నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ,ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మానసిక ఆరోగ్యంపై 'సెల్‌ఫోన్' దెబ్బ

**ఉదయం న్యూస్**



అరచేతిలో ఇమిడే విజ్ఞాన సర్వస్వం 'స్మార్ట్ ఫోన్'. బాల్యాన్ని అథఃపాతాళానికి తొక్కుతున్నదీ ఇదే స్మార్ట్ ఫోన్. పదేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్ ఎక్కువ ఉపయోగిస్తున్న బాలబాలికలు సగం మంది యుక్తవయసుకు వచ్చేసరికి వివిధ రకాల మానసిక రుగ్మతల బారినపడుతున్నారు. విద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తోంది. బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న స్మార్ట్ ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం సభ్య సమాజాన్ని కలచివేస్తోంది. పిల్లలకు డిజిటల్ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆన్‌లైన్‌లో నేర్చుకుంటారని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లెట్‌లను చేతికిస్తే%ొ% భవిష్యత్తులో మానసిక సమస్యల బారినపడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా అనంతరం పిల్లల అలవాట్లు, మానసిక ప్రవర్తనల్లో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. పాఠశాలలు దీర్ఘకాలం మూతపడటంతో టివి, ట్యాబ్, ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, సీరియల్స్, వెబ్ సిరీస్, ఆన్‌లైన్ గేమ్‌షోలు వారికి వినోద సాధనాలు, కాలక్షేప వేదికలుగా మారాయి. కొంతమంది పిల్లలు వినోదం మాటున అశ్లీల, హింసాత్మక దృశ్యాలు చూడటం ద్వారా దారి తప్పుతున్నారు. వీటన్నింటి ప్రభావంతో బాలల్లో దూకుడు, అవాంఛనీయ నిర్ణయాలు, అసంకల్పిత ఆలోచనలు మితిమీరుతున్నాయి. ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, చికాకు పెరిగిపోతున్నాయి. చిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగి, నేరస్థులుగా మారుతున్నారు. కన్నతల్లిని హతమార్చడం, యువకుడిని ముగ్గురు పిల్లలు కలిసి చంపడం, ఓ బాలుడి ఆత్మహత్య, మతిస్థిమితం కోల్పోవడం, దొంగతనానికి పాల్పడటం వంటి సంఘటనల వెనుక ప్రధాన సూత్రధారి స్మార్ట్ ఫోన్. బాల్యంలోనే స్మార్ట్ ఫోన్‌ను అందుకున్నవారు, యుక్త వయసుకు వచ్చాక ఆత్మహత్య ఆలోచనలు పెరగడం, ఇతరుల పట్ల దూకుడుగా వ్యవహరించడం, వాస్తవికత నుంచి దూరంగా పలు రకాల భ్రాంతులకు గురికావడం వంటి సంఘటనలు ఏయేటి కాయేడు పెరుగతున్నట్లు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడించింది. మన దేశంతో సహా 40 దేశాల్లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేటతెల్లమయ్యాయి. ఊహ తెలియని ఆరేళ్ల వయసులోనే బాలికలు స్మార్ట్ ఫోన్‌ను వినియోగించడం ప్రారంభించిన 74% మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇక పదేళ్ల వయసులో మొదటి స్మార్ట్ ఫోన్ అందుకున్నవారిలో 61% మంది, పదిహేనేళ్లకు వాడటం మొదటిపెట్టినవారిలో 52% మంది మానసిక దుష్ప్రభావాలకు లోనయినట్లు గుర్తించారు. ఇక బాలుర విషయానికొస్తే, ఈ ప్రభావం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ, ఆరేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్‌ను వాడటం మొదలుపెట్టిన వారిలో 42%, 18 ఏళ్లలో ఇది 36% ఉంది. స్మార్ట్‌ఫోన్ విప్లవానికి ముందు పిల్లలు చాలా సమయం కుటుంబంతో, స్నేహితులతో గడిపేవారు. ఇప్పుడీ పరిస్థితి లేదు. సమాజంలో తమ భాగస్వామ్యానికి తగినట్లుగా సాధన లేకపోవడం, తోటివారితో కలవకపోవడంతో ప్రవర్తన తీరు సంక్లిష్టంగా మారుతోంది. డిజిటల్ ఉపకరణాలు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, గేమ్‌షోలు, వెబ్ సిరీస్ తదితరాలకు బానిసలుగా మారుతుండటంతో పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి. వారు నేరస్థులుగా మారడానికి కారణమవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. 13 ఏళ్ల వయస్సు నుంచే పిల్లలు సొంతంగా సెల్ ఫోన్ కొనుక్కుంటున్నారని, 917 ఏళ్ల వయసు పిల్లల్లో 30% మేరకు సొంత ఫోన్లు ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) అధ్యయనం తేల్చింది. ఈ వయసు పిల్లల్లో 43% ఇన్‌స్టాగ్రామ్, 37%పైగా ఫేస్‌బుక్ ఖాతాలు కలిగి ఉన్నారని గుర్తించింది. 810 వయసు పిల్లలు సగటున రోజుకు ఎనిమిది గంటలు, కౌమర దశ చిన్నారులు 11 గంటల దాకా ఎలక్ట్రానిక్ తెరలతో గడుపుతున్నట్లు అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తెలిపింది.
టీనేజ్ పిల్లల్లో ఇదివరకు ఏడు నుంచి ఎనిమిది శాతం మధ్య ఉన్న మానసిక సమస్యలు కరోనా అనంతరం 15 శాతానికి పెరిగినట్లు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్) పరిశీలనలో తేలింది. ఇందుకు భిన్నంగా పీయర్సన్స్ గ్లోబల్ లెర్నర్స్ సంస్థ చేపట్టిన సర్వే ఉంది. చిన్నారుల మానసిక ఆరోగ్యానికి సామాజిక మాధ్యమాలు, వీడియో గేమ్‌లు దోహదం చేస్తున్నాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. వీడియో గేమ్‌లతో మంచి జరుగుతుందని 40% మంది, సామాజిక మాధ్యమాలతో మానసికంగా ఎదుగుతారని 30% మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ విద్యాబోధన పట్ల కూడా 27% మంది తల్లిదండ్రులు సానుకూలత వ్యక్తపరిచారు. పాఠశాలల్లో తమ పిల్లలకు, సిబ్బందికి ఉచితంగా మానసిక ఆరోగ్య సేవలను అందించాలని ప్రపంచవ్యాప్తంగా 92% మంది తల్లిదండ్రులు భావించారు. ప్రాథమిక విద్యా దశలోనే ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని 53% మంది తల్లిదండ్రులు అనుకుంటున్నారని సర్వే తెలిపింది. తమ పిల్లల మానసిక ఆరోగ్య సంబంధ విషయాల గురించి ఉపాధ్యాయులు తమతో చర్చిస్తుంటారని 26% మంది తెలిపారు.

ఉదయం న్యూస్



# రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి పేషి కార్యాలయం అమరావతి)

## పారిశ్రామిక ఉపాధి ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకోండి

## SEEDAP ద్వారా మైనారిటీ యువతకు ఉచిత శిక్షణ

## రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి డిసెంబరు 27**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (SEEDAP) నిర్వహణలో పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధికి ఇస్తున్న ఉచిత శిక్షణకు రాష్ట్రంలోని మైనార్టీలకు చెందిన యువత దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలను అందించడానికి మరియు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలు/స్వయం ఉపాధిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడానికి ప్రభుత్వ%శీ% కృషి చేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా సీడప్ (SEEDAP) నిరుద్యోగ యువత కోసం వివిధ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన యువతను అవసరమైన పరిశ్రమల యజమానులతో అనుసంధానించడం జరుగు తుందన్నారు . పరిశ్రమల అవసరాలకు సరిపోలని నైపుణ్యాలు ఉన్నవారికి, నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను ఉచితంగా సీడప్ అందించి స్కిల్ గ్యాప్‌ని భర్తీ చేస్తుందని తెలిపారు. ఉచిత శిక్షణలో రవాణా, కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఉద్యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎన్ ఎస్ డి సి ద్వారా సర్టిఫికేషన్, ఉద్యోగ నియామకాలు, పోస్ట్ జాబ్ ప్లేస్ మెంట్ కు మద్దతు కూడా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న మైనార్టీల సంక్షేమ/మైనారిటీల ఫైనాన్స్ కార్యాలయాలలో మైనార్టీ యువత ఉచిత శిక్షణ పొందుటకు తమ దరఖాస్తు ఫారాలను (biodata) అందించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# శాశ్వత అన్న ప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి జె. నాగేశ్వరరావు, మాచర్ల, పల్నాడు జిల్లా వారు 1,01,116/- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# విద్యుత్ తీగలే కాదు,కరెంటు బిల్లులు పట్టుకున్న షాక్

## కరెంటు చార్జీల పెంపుపై ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ సిపి నిరసన ర్యాలీ, విద్యుతు కార్యక్రమం ముందు ధర్నా మరియు ఎమ్మిగనూరు విద్యుత్ శాఖ డి.ఈ,ఏ.డి,ఏ.ఈ గార్లకు వినతి పత్రం అందజేత




**ఉదయం న్యూస్ ఎమ్మిగనూరు**

పట్టణంలో ప్రజలపై కరెంటు చార్జీల భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించబడింది. వైయస్ఆర్ కూడలి నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు మద్దతు తో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి డి.ఈ,ఏ.డి,ఏ.ఈ గార్లకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమానికి నాయకత్వం వహించిన శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారుకూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆమె విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పట్ల అన్యాయం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తొలగించబడడంతో వలన, వారికి తీవ్ర ఆర్థిక భారం ఏర్పడిందని చెప్పారు.వ్యవసాయ రంగానికి సహాయం లేకపోవడం: రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే వీటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కరెంటు చార్జీల పెంపును రద్దు చేయాలి: ప్రభుత్వం ప్రజల భవిష్యత్తు దృష్ట్యా ఈ పెంపును తక్షణమే నిలిపివేయాలి.ట్రూ అప్ చార్జీల భారం వెనక్కి తీసుకోవాలి: రూ.15,485 కోట్ల చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయం.

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు పునరుద్ధరించాలి: ఇది వారి ఆర్థిక స్థిరత్వానికి అనివార్యం.వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలి: రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలి.ఈ ర్యాలీకి సామాన్య ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. బిల్లుల పెంపుతో బాధపడుతున్న కుటుంబాలు తమ ఆందోళనను ప్రభుత్వానికి వినిపించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా మారింది.

ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు, వారి సమస్యలకు న్యాయం చేయడంలో వైయస్ఆర్ సిపి ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీమతి బుట్టా రేణుక గారు స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్ గారు,ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి.ఆర్ బసిరెడ్డి గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి గారు,మాజీ,నందవరం మండల కన్వీనర్ శివ రెడ్డి గౌడ్ గారు,మాజీ ఎల్.ఎల్.డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి గారు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి గారు,గొనెగండ్ల మండల నాయకులు బందేనవాజ్ గారు,వైస్ చైర్మెన్ డి నజీర్ అహమ్మద్ గారు,కామర్తి నాగేషప్ప గారు,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కే శివ ప్రసాద్,సమాచారం హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,పట్టణ అధికారా ప్రతినిధి సునీల్ కుమార్ గారు,మాజీ ఎంపిపి కృష్ణ రెడ్డి గారు,కోటేకల్ లక్ష్మన్న,దొరబాబు,మన్సూర్, రాష్ట్ర/జిల్లా/ నియోజకవర్గ/ మండల/ పట్టణ/ గ్రామ స్థాయి అనుబంధ విభాగాల సభ్యులు, ఎంపీపీలు,జెట్పిటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, అధికార ప్రతినిదులు,కో అప్షన్ మెంబర్లు,కౌన్సిలర్లు,ఇంచార్జులు,సచివాలయ,కన్వీనర్లు,గృహ సారదులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుపైఆందోళన కార్యక్రమం

**మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**

**పత్తికొండ నూర్: (ఉదయం న్యూస్ )**






విద్యుత్ చార్జీల పెంపుపై పత్తికొండ పట్టణం లో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ కూడలిలో మాజీ పిఎం మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భారీ ర్యాలీతో బయలుదేరి నాలుగు స్తంభాల కూడలిలో ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపే దాదాపుగా నవంబర్ డిసెంబర్ నెలలో కరెంటు బిల్లులు దాదాపుగా 15,400 కోట్లు పెంచి ప్రజల మీద భారం పెట్టారు. సంపద సృష్టిస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పత్తికొండ మీటింగ్లో మాట్లాడిన విషయాల్ని గుర్తు చేస్తూ సంపద అంటే ఇదేనా అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేయాలని చేయని పక్షంలో ప్రతిపక్షం ప్రభుత్వం మెడలు వంచి పనిచేపిస్తామని తెలియజేశారు. అనంతరం కరెంట్ ఆఫీస్ కార్యాలయంలో ఏడి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం లోని వైఎస్ఆర్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ నారాయణదాసు మండల కన్వీనర్ కారం నాగరాజు, గాంధీరెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, బళ్ళారి మోహన్ కృష్ణ, చిన్నహుల్తే రాజు, చక్రాల లక్ష్మన్న, మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# దొంగతనాలకు పాల్పడుతున్న రాగి వైరు దొంగల ను.. పట్టుకున్న కంకిపాడు పోలీసులు..?

**కృష్ణాజిల్లా ఉదయం న్యూస్**



కృష్ణా జిల్లా లో కంకిపాడు మచిలీపట్నం పామర్రు పెనమలూరు ప్రాంతాలలో గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ ప్రాంతాలలో కేసులు నమోదు. మొత్తం 8 కేసులు 11 లక్షల విలువైన వైర్ స్వాదీనం చేసుకున్న కంకిపాడు పోలీసులు. కంకిపాడు ఎస్ఐ సందీప్, మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఉన్నతాధికారులు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ఆదేశాల మేరకు గన్నవరం డిఎస్పి సిహెచ్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే. మురళీకృష్ణ దిశానిర్దేశకత్వంతో కంకిపాడు ఎస్సై సందీప్ మరియు సిబ్బంది, ఈ కేసులో టెక్నికల్ నాన్ టెక్నికల్ అంశాలను ఆధారంగా చేసుకొని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీళ్లు నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్లు, విల్లాస్ మరియు సోలార్ ప్లాంట్ల వద్ద ఉన్న ఎలక్ట్రికల్ రాగి వైర్లు, ఇత్తడి ప్లంబింగ్ సామాన్లు దొంగతనాలు చేస్తుంటారు. వీళ్లు మంగళగిరి కి చెందిన వ్యక్తులు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కంకిపాడు ఎస్సై సందీప్, అదనపు ఎస్సై తాతాచార్యులు, సిబ్బంది అయిన చంద్ర, మూర్తి ,బాజీ, పిళ్ళైలను, గన్నవరం డిఎస్పి సిహెచ్. శ్రీనివాసరావు, కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. మురళీకృష్ణ ప్రత్యేకంగా అభినందించి రివార్డును అందజేశారు.

# వివో వై29 5జీ.. ధరెంతంటే..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై29 5జీ ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.13,999 నుంచి ప్రారంభం అవుతుంది. ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై29 5జీ ఫోన్‌ను మంగళవా రం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 44వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. ఈ మిడ్ రేంజ్ ఫోన్ ‘మిలిటరీ గ్రేడ్’ డ్యూరబిలిటీ కలిగి ఉంటుంది. దేశంలో నాలుగు ర్యామ్- స్టోరేజీ ఆప్షన్లలో లభిస్తుంది. వివో వై29 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,499, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.16,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.18,999లకు లభిస్తుంది. ఎస్బీఐ కార్డు, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, యెస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా తదితర సెలెక్టెడ్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.1,500 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ ఉంది. రూ.1399తో ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. దీంతోపాటు వీ-షీల్డ్ డివైజ్ ప్రొటెక్షన్ కూడా ఉంటది. డైమండ్ బ్లాక్, గ్లాసియర్ బ్లూ, టైటానియం గోల్డ్ రంగుల్లో లభిస్తుందీ ఫోన్. వివో ఇండియా వెబ్‌సైట్ ద్వారా ఈ ఫోన్ కొనుగోలు చేయొచ్చు. వివో వై29 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తోపాటు 6.68 అంగుళాల హెచ్డీ (720ఐ1608 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్, 1000 నిట్స్ బ్రైట్ నెస్, 264 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ ఉంటుంది. 6 ఎన్ఎం ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. ర్యామ్ ను బట్టి వర్చువల్ గా అదనంగా 8 జీబీ ర్యామ్ పెంచుకోవచ్చు. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ విస్తరించొచ్చు.వివో వై29 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, 0.08 మెగా పిక్సెల్ సెకండరీ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డైనమిక్ లైటింగ్‌కు మద్దతుగా రింగ్ వంటి ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. 44 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో

5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుందీ ఫోన్. 79 నిమిషాల్లో 100 శాతం చార్జింగ్

అవుతుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 5జీ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఓటీజీ, ఎఫ్ఎం, యూఎస్బీ టైప్ సీ పోర్ట్, 3.5 ఎంఎం ఆడియో జాక్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, అంబియెంట్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి.

# 29న ఆర్.ఎస్ పెండెకల్ పాఠశాల యందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని ఆర్.ఎస్ పెండెకల్ రైల్వే స్టేషన్లో స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 సంవత్సరంలో 6వ తరగతి నుంచి 1999 వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల సమక్షంలో ఆదివారం 29న వీరికి విద్యను బోధించిన అలనాటి గురువులు సమక్షంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అనురాగ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అలనాడు చదువుకున్న పూర్వపు విద్యార్థిని విద్యార్థులు సకుటుంబ సమేతంగా పాల్గొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ అనురాగ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 1994 నుంచి 1999 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ నగర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల జిల్లా డిసెంబర్.27:- (ఉదయం న్యూస్ ప్రతినిధి)**





నంద్యాల స్థానిక 38వ వార్డు వైఎస్సార్ నగర్ నందు జరుగుతున్న , జరగబోయే అభివృద్ధి పనులను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు వెళ్లి దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది అనంతరం అక్కడున్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు వాటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామన్నారు . ఎలక్షన్ టైం లో ఏవైతే హామీలు ఇచ్చామో వాటన్నిటిని కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు . అనంతరం అక్కడ 15 లక్షల 60 వేలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను , 31 లక్షలతో జరగబోయే రోడ్డు పనులను , కరుణామయ స్కూల్ రోడ్డుకు 10 లక్షలు , కచ్చా కాలువలకు 1 లక్ష 82 వేల రూపాయల శాంక్షన్ కావడం జరిగిందని వీటన్నిటినీ త్వరలోనే ప్రారంభించి ప్రజలకు మంచి చేస్తామని తెలియజేశారు అలాగే మిగిలిన రోడ్లు కాలువలు కూడా మంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి వాటి కావాల్సిన ఫండ్ ను కూడా రిలీజ్ చేయించుకుని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు . తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల సమస్యను పరిష్కరించడానికి ముందుండే ప్రభుత్వమని తెలిపారు .. ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి , తాటికొండ బుగ్గరాముడు , మరాఠీ సూరి , మల్లె పోగు సురేష్ (మేషేక్) , కల్కి రాఘవేంద్ర , కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి , కోటేశ్వరుడు , శంకర్ , దేను నాయక్ , సత్యరాజ్ ,
నందం బాబురావు , గుండుపాపుల ఖలీల్ , మీసాల లక్ష్మయ్య , పాస్టర్ సురేష్ , పాస్టర్ ఏసుపాదం , దేరెడ్డి పరమేశ్వర్ రెడ్డి , సీడ్ కంపెనీ సురేష్ , పాస్టర్ ఓబన్న , ఇస్మాయిల్ సుధాకర్ , బాషా తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి సెలవులపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ

**ఉదయం న్యూస్**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు జనవరి 10నుంచి 19వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని SCERT డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2024–25విద్యా క్యాలెండర్ ప్రకారమే సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో స్కూళ్లకు స్థానికంగా సెలవులు ఇచ్చినందున ఈసారి 11–15 లేదా 12%–%16 తేదీల్లో సంక్రాంతి సెలవులు ఉంటాయని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. సోషల్మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# టిడిపి యువ నాయకుడు

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...ఉదయం న్యూస్**



రుద్రవరం మండలం చందలూరు గ్రామం టిడిపి కార్యకర్త కృష్ణమూర్తి అమ్మగారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు అక్కడికి వెళ్ళి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది...అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని తెలిపిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు

# 2025: వచ్చే బడ్జెట్‌లో మధ్యతరగతి వారికి భారీ ఉపశమనం కేంద్రం సన్నాహాలు..!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



బడ్జెట్ 2025: మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. 2025 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఇది లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. వారి టేక్ హోమ్ ఆదాయం పెరుగుతుంది. దీంతో వారికి ఎంతో ఉపశమనం కలిగించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది.
మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం నుంచి పెద్ద ఊరట లభించనుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వార్షిక ఆదాయం పై 15 లక్షల వరకు పన్ను బాధ్యతను తగ్గించవచ్చని నివేదికలు ఉన్నాయి. 1 ఫిబ్రవరి 2025న సమర్పించే రాబోయే బడ్జెట్‌లో దీనిని ప్రకటించవచ్చని భావిస్తున్నారు. మందగిస్తున్న ఆర్థిక వ్యవస్థ, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ ప్రతిపాదన లక్ష్యం.
2020 పన్ను విధానంలో వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 15 లక్షల వరకు 5–20 శాతం మధ్య పన్ను విధిస్తున్నారు. అయితే దీని కంటే ఎక్కువ సంపాదించే వ్యక్తులపై 30 శాతం పన్ను విధిస్తారు.
కొత్త పన్ను విధానం ప్రకారం 3 లక్షల వరకు ఆదాయంపై 0 శాతం పన్ను విధిస్తున్నారు.
3–7 లక్షల ఆదాయంపై 5 శాతం పన్ను.
7–10 లక్షల ఆదాయంపై 10 శాతం పన్ను. 10–12 లక్షల ఆదాయంపై 15 శాతం పన్ను.
12–15 లక్షల ఆదాయంపై 20 శాతం పన్ను.
15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం 30 శాతం పన్ను విధిస్తున్నారు. నివేదిక ప్రకారం, జూలై–సెప్టెంబర్ 2024లో భారతదేశ జిడిపి వృద్ధి ఏడు త్రైమాసికాల్లో అత్యంత బలహీనంగా ఉంది. అదే సమయంలో ఆహార ద్రవ్యోల్బణం పట్టణ గృహాల ఆదాయంపై ఒత్తిడిని పెంచింది. వాహనాలు, గృహోపకరణాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల డిమాండ్‌ను ప్రభావితం చేస్తుంది.
అయితే ఆదాయపు పన్ను రేట్లలో ప్రభుత్వం ఎలాంటి కోత పెట్టనుందనేది ఇంకా నిర్ణయించలేదు. ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో చర్చనీయాంశమైంది. ఆదాయపు పన్ను రేట్ల కోత వల్ల ఖజానాకు ఎంత నష్టం వాటిల్లుతుందని అంచనా వేస్తున్నారు? ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా, ప్రజలు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాలను కుంటున్నారు. ఇది పాత పన్ను విధానం కంటే సులభం.

**మధ్యతరగతి వారికి ఉపశమనం**

నివేదిక ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధిక జీవన వ్యయం, జీతాలు నామమాత్రంగా పెరగడం వల్ల
తరచుగా ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొం టున్నారు. ఆదాయపు పన్నును తగ్గించడం ద్వారా వారి చేతికి ఎక్కువ డబ్బు వస్తుందని, దీంతో వారికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. ఇది వ్యక్తిగత ఖర్చులను మెరుగుపరచడమే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. వార్షిక ఆదాయం రూ. 15 లక్షల వరకు ఉన్న వ్యక్తులకు ఈ మార్పు ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా.

# ఈవియం గోడౌన్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, డిసెంబర్ 27:- (ఉదయం న్యూస్ ప్రతినిధి)**



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. శుక్రవారం టేక్కే మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో గోడౌన్లకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈవీఎంల గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, ఎన్నికల విభాగపు తాసిల్దార్ జయప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరఫున శివరామిరెడ్డి, సిపిఎం తరపున నరసింహులు, బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరవై యేండ్లుగా చాకిరీఅర్బన్ హెల్త్ సెంటర్ల..?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు..**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కాంట్రాక్టు ఎంప్లాయిస్ దీన స్థితి
నెలవారీ డెలివరీ కేసుల టార్గెట్ల పెంపు,
ఉద్యోగం పర్మినెంట్ కాదు జీతాలు పెరగవు..?అర్బన్ హెల్త్ సెంటర్ల కాంట్రాక్టు ఎంప్లాయిస్‌కు సామర్థ్యానికి మించి టార్గెట్లు, పని ఒత్తిడి పెంచుతూ ప్రభుత్వం వారితో చాకిరీ చేయిస్తోంది. ఉద్యోగం పర్మినెంట్ కాక పోతదా? జీతాలు పెరగకపోతయా అన్న ఆశతో ఉన్న వారి ఎదురుచూపులలో కొందరికి 20 ఏండ్ల సర్వీసు దాటింది. వచ్చే అరకొర వేతనాలకు తోడు ఇమ్యూనేషన్ బకాయిలు రాక, సరిపడా సిబ్బంది రిక్రూట్‌మెంట్ లేక ఉన్నవారికి అదనపు పనులు అప్పగించడంతో వారంతా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. స్పోటం శాంపిల్స్ సేకరణ, వ్యాక్సిన్, మెడిసిన్ ట్రాన్స్‌పోర్టు పనులు అప్పగిస్తూనే కాంట్రాక్టు ఏఎన్ఎమ్‌ల కు నెలవారీ డెలివరీ కేసుల టార్గెట్లు ఇస్తున్నారు. అందులోనూ గర్భం దాల్చిన మహిళ వివరాలు రెన్నెళ్లలోపే నమోదు చేయాలనే నిబంధన వారిని ముప్పుతిప్పలు పెడుతోంది. ఇచ్చిన టార్గెట్లు పూర్తికాక, పై అధికారులు ఇచ్చే మెమోల తో సతమతం అవుతున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా 249 అర్బన్ హెల్త్ సెంటర్లు ఉండగా కాంట్రాక్టు పద్ధతిలో 841 మంది ఏఎన్ఎమ్‌లు పని చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఆయా సెంటర్లలో కలిపి 12 మంది స్టాఫ్ నర్సులు, 30 మంది ఏఎన్ఎమ్‌లు, ఆరుగురు చొప్పున ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లు, అకౌంటెంట్లు సహా స్వీపర్, అటెండర్లు ఆరుగురు పని చేస్తున్నారు. వీరితోపాటు కమ్యూనిటీ ఆర్గనైజర్లు ముగ్గురు ఉన్నారు. అయితే ఏఎన్ఎమ్‌ల నియామకం ప్రతి 3వేల మందికి ఒకరు చొప్పున ఉండాలనే నిబంధన ఉంది. అర్బన్ ప్రాంతాల్లో మాత్రం 12వేల మందికి ఒకరు చొప్పున మాత్రమే ఏఎన్ఎమ్ పని చేస్తున్నారు. వీరికి ప్రభుత్వం గర్భిణుల నమోదు మొదలు.. సర్కారు దవాఖానాల్లో డెలివరీలు జరిగేలా చేయాలనే నిబంధన ఉంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నమోదు చేసుకున్న గర్భిణుల్లో చాలా మంది డెలివరీ కోసం ప్రయివేటు ఆస్పత్రులవైపే మొగ్గు చూపుతున్న పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఏఎన్ఎమ్‌లకు ఇచ్చిన టార్గెట్లు పూర్తికావడం లేదు. ఇలా ఒక్కో ఏఎన్ఎమ్‌కు కనీసం 10 చొప్పున అయినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయ్యేలా చూడాలని లక్ష్యాలను నిర్ధేశించడం, అది చేరుకోని వారికి మెమోలు జారీ చేయడం వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోంది. అయితే ఈనెల 29న వారికి డిపార్ట్‌మెంటల్ పరీక్ష నిర్వహించబోతున్నారు. సుమారు 70 ప్రశ్నలకు సమాధానాలను కంప్యూటర్‌లో ఆన్‌లైన్ పద్ధతిలో రాయాల్సి ఉంది. కేవలం గంట మాత్రమే సమయం ఇచ్చి పరీక్ష నిర్వహిస్తుండటంతో రాసే వాళ్లలో చాలా మంది సుమారు 40ఏండ్ల పైబడి ఉన్నవారే ఎక్కువమంది ఉన్నారు. మిగిలిన ఏఎన్ఎమ్‌లలో 30 నుంచి 40ఏండ్ల మధ్యవయసు వాళ్ళు ఉన్నారు. వీరిలో చాలా మందికి కంప్యూటర్ పరిజ్ఞానం లేదు. దీంతో పరీక్ష రాసేందుకు, ఇచ్చిన గడువులో ప్రశ్నలు చదివి సమాధానం రాసేందుకు జంకుతున్నారు.

**దశాబ్దాలుగా ఎదురుచూపులు**

20ఏండ్లుగా ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఎదురుచూస్తున్నా. ప్రభుత్వాలు మారినా మా డిమాండ్లను ఎవరూ పట్టించుకోవడం లేదు. రెగ్యులర్ సిబ్బంది చేసే పని కంటే అదనంగానే విధులు నిర్వహిస్తున్న మాకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఎగ్జామ్ రాసిన వారిలో పర్మినెంట్ కాని వాళ్లకూ గ్రాస్ శాలరీ లేదంటే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంత అన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నివాళులు అర్పించిన, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. సంపత్ కుమార్
మరియు తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. మన్మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, ఆధార్, ఉపాధి హామీ సహా అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ దక్కుతుందని, దూర దృష్టితో ఆర్థికసంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు.

# చదివిన జిల్లాలోని ఉద్యోగం చేయడం నా అదృష్టం... డిఎంహెచ్వో శాంతి కళ .

**కర్నూల్ ఉదయం ప్రతినిధి**



కర్నూలు తిరుపతి తమ తల్లిదండ్రుల ఊరని తన చదవంతా శ్రీకాళహస్తిలో జరిగిపోయింది అన్నారు. తిరుపతిలో 19 86వ బ్యాచ్ అని తెలిపారు. పీజీ డీజీవో కర్నూల్ మెడికల్ కాలేజీలో 95 97 సంవత్సరంలో చేశానన్నారు. అనంతరం 98 లో కడప వైద్యశాల నంద్యాలలోనూ పనిచేశానన్నారు. అలాగే నెల్లూరు జిల్లాలోని గైనకాలజిస్ట్ గా పనిచేసే అన్నారు .అలాగే క్యాజువాలిటీ సీ.ఎం. ఓ.గా కూడా పనిచేశాఅన్నారు. సిద్ధవటం లో కూడా పనిచేశామన్నారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్వో గా ఉద్యోగం జమ్మలమడుగులో కొనసాగించినేడు కర్నూల్ లో కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు తన భర్త వెంకటసుబ్బయ్య తిరుపతిలో సివిల్ ఇంజనీర్ అని చెప్పారు తమ కుమారుడు విగ్నేష్ బీటెక్ చదువుతున్నట్లు తెలిపారు . ఏది ఏమైన ప్పటికి విద్యను అభ్యసించిన జిల్లాలోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేయడం తన అదృష్టమన్నారు. అలాగే జిల్లాలోకలెక్టర్ సహకారంతో కర్నూలు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. తమ సిబ్బంది కూడా తమ వంతు సహకారం అందజేస్తార న్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఇంచార్జ్ డీ.ఏం.%డ% ఎచ్ . ఓ.నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు సూపర్డెంట్ శ్రీనివాసులు మరియు డెమో ఆయన సిబ్బంది కార్యాలయ అధికారులు పలువురు నూతన డీ.ఏం%డ%ఎచ్. ఓ.కు శుభాభినందనలు తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబు

**గురజాల వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆరోపణ**

**గురజాల, ఉదయం న్యూస్, డిసెంబర్ 27 :**



గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుంగలో తొక్కారని గురజాల వైసిపి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి విమర్శించారు. వైసీపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన మేరకు కరెంటు చార్జీల పెంపుదలకు నిరసనగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన గురజాలలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ వైసీపీ కార్యాలయం నుండి కరెంట్ ఆఫీస్ వరకు సాగింది. అనంతరం విద్యుత్ ఏఇ మస్తాన్వలికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ వచ్చిన ఆరు నెలలోనే ప్రభుత్వ పనితీరు బయట పడింది అన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచమని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారు అన్నారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రంలో సామాన్యుడు భరించలేని విధంగా కరెంట్ ఛార్జీలు పెంచారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాసు మహేష్ రెడ్డి తో పాటు పిడుగురాళ్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరభద్రుని రామిరెడ్డి, వైసిపి పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎనుముల మురళీధర్ రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కుక్కమూడి అన్నారావు, కర్ర కోటేశ్వరరావు, చల్లా కాశి బాబు, మన్నెం ప్రసాద్, పద్మ, యశోద, దుర్గా, పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, గురజాల మండలాలకు చెందిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన సోనియాగాంధీ.. రాహుల్ గాంధీ.. ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ మనకు సంరక్షకుడు మరియు మార్గదర్శకుడు వీరి గురించి మనం ఎప్పుడూ గర్విస్తాం. దేశంలోని కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారు. అతను సేవ, సరళత మరియు అంకితభావానికి ఉదాహరణ. లక్షలాది కళ్లు తడిగా ఉన్నాయి సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, హృదయపూర్వక నివాళి అర్పించారు.

# ఏఐ ద్వారా మోసాలకు అడ్డుకట్ట.. కేంద్రం కీలక చర్యలు




ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. వినియోగదారుల రక్షణను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు..ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో ఏఐ సృష్టిస్తున్న సంచలనాలు అందిరికీ తెలిసిందే. ముఖ్యంగా ఏ అవసరం వచ్చినా సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏఐ టూల్స్‌నే ఆశ్రయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఈ-కామర్స్ మోసాల నుంచి రక్షించడానికి భారతదేశ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. ఏఐ టూల్స్ ద్వారా మోసాలకు అడ్డుకట్ట వేయనుంది.ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వినియోగదారుల రక్షణను బలోపేతం చేయడానికి అనేక రక్షణ చర్యలను తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఇందులో ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా హెల్ప్‌లైన్, మోసపూరిత మార్కెటింగ్ పద్ధతులను గుర్తించే సాధనాలు అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ప్రధాన ఈ-కామర్స్ కంపెనీలు ఆన్‌లైన్ షాపింగ్ భద్రతను పెంచే విధంగా ఈ చర్యలు తీసుకున్నారు. ఏఐ ఎనేబుల్డ్ నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్, ఈ-మ్యాప్ పోర్టల్, జాగో గ్రాహక్ జాగో మొబైల్ అప్లికేషన్ వంటి నూతన వినియోగదారుల రక్షణ చర్యలను ప్రభుత్వం రూపొందించింది. దీంతో ప్రముఖ కంపెనీలైన రిలయన్స్ రిటైల్, టాటా సన్స్, జొమాటోతో సహా ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌లు ఈ భద్రతా చర్యలను తమ యాప్స్‌లో అందిస్తామని పేర్కొన్నారు. వినియోగదారుల వివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించామని జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి జోషి అన్నారు.

ఈ ఏడాది జనవరి నవంబర్ మధ్య జాతీయ కమిషన్‌లో దాఖలైన 3,628 కేసులలో 6,587 కేసులను దేశంలోని త్రీ-టైర్ వినియోగదారుల కోర్టు వ్యవస్థ ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ఈ-దాఖిల్ పోర్టల్ 2020లో ప్రారంభించారు. జూన్ 2023లో దేశవ్యాప్తంగా విస్తరించారు. కర్ణాటక, పంజాబ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలతో పాటు అనేక జిల్లాల్లో ఆన్‌లైన్ ఫిర్యాదుల కోసం 100 శాతం స్వీకరణను సాధించింది.

# ఇక సెలవు.. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ శకం..!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**







మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ 92 అస్తమయం ప్రధానిగా ఆర్థిక మంత్రిగా రాజ్యసభ సభ్యుడిగా వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి గా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్‌కొంత కాలంగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న మన్మోహన్ సింగ్.. ఇంట్లో అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన మన్మోహన్ రాత్రి 8:06 గంటలకు ఎయిమ్స్‌లోని మెడికల్ ఎమర్జెన్సీకి తరలింపు. రాత్రి 9:51 గంటలకు మన్మోహన్ కన్నుమూసినట్టు ఎయిమ్స్ ప్రకటన,
1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రం లో జన్మించిన మన్మోహన్ సింగ్. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలు అందించిన మన్మోహన్. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్‌కు పేరు.1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు. ఐదు సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్ సింగ్ ఇక లేరు.

# విద్యుత్ చార్జీల పెనుభారాన్ని తగ్గించండి....

## సృష్టించిన సంపద ఎవరి జోబుల్లోకి పోయిందో చెప్పండి...మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇసాక్ బాష

**6నెలల్లో ప్రజలపై 1585కోట్ల విద్యుత్ భారం**
**విద్యుత్ చార్జీల పెనుబారాన్ని తగ్గించేంత వరకు పోరాటాలు ఆగవు**
**మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల నడ్డివిరుస్తున్న కూటమి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పండి.**
**సృష్టించిన సంపద ఎక్కడికి పోయింది..**
**ఎవరి జేబుల్లోకి వెళ్లింది**
**ప్రజల పక్షాన పోరాటాలు చేస్తాం.. వెన్నంటి ఉంటాం**

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల బాదుడును పెంచిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల నియోజకవర్గంలో శుక్రవారం వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మాజీ ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యర్తలు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ ఆర్చ్ నుండి ర్యాలీగా తరలి వచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ సుధాకర్ కుమార్ కు పెంచిన చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అలాగే స్థానికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల బాదుడుపై పోరాటానికి సిద్ధం అయ్యామన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు అనేక సభల్లో జగన్మోహన్ రెడ్డి బాదుడే బాదుడని వెటకారంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనించారిని, అయితే నేడు చంద్రబాబు పెంచిన విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామని ఎద్దేవాచేశారు. కరెంటు చార్జీలు పెంచనే పెంచం సంపద సృష్టిస్తాం.. ఆ డబ్బుతో కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తామని చెప్పిన మాటలు ఎక్కడికి పోయాయో చెప్పాలన్నారు. సంపద సృష్టి స్థామన్న టీడీపీ నాయకులంతా సంపద సృష్టించుకుంటున్నారని, రాష్ట్ర ప్రజలకు సంపద సృష్టిస్థానరని ప్రజలు నమ్మి ఓట్లు వేసి మోసపోయారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా నీకు 15వేలు, నీకు 15వేలు, నీకు 18వేలు, నీకు 18వేలు అంటూ చెప్పిన పథకాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే నాడు చంద్రబాబు నాయుడు వాటిని పగులగొట్టండని పిలుపు నిచ్చారని, నేడేమో స్మార్ట్ మీటర్లను బిగించుకోండని చెప్పడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. 200 యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామని చెప్పి విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని గుర్తుకు చేశారు. ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టిస్తున్న సంపద ఎక్కడికి పోతున్నది, ఎవరి జేబుల్లోకి పోతున్నదో చెప్పాలన్నారు. రైతన్నలకు గిట్టుబాటుధరను కల్పించండని రైతన్నలు రోడ్డునెక్కారని, టీడీపీ కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పెన్షన్ల పరిశీలన పేరుతో అనేక పెన్షన్లను తొలగించే ప్రక్రియను చేపడుతున్నారని ఇది సరికాదన్నారు. డైవర్షన్ రాజకీయాలను చేస్తూ ప్రజలను ప్రక్కదారి పట్టించేందుకు టీడీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ మోసపు మాటలను నమ్మరని, ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలను తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు.
ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... అపద్దపు వాగ్దానాలతో ప్రజలు మోసపోయారని, కనువిప్పుకలిగిందన్నారు. తమ్ముల్లూ విద్యుత్ చార్జీలు పెంచమని అనేక సభల్లో చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని చెప్పి ఘోరంగా వైపల్యం చెందిందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు, ప్రజలతో వెన్నంటి ఉంటామని, పెంచి విద్యుత్ చార్జీలను తగ్గించేవరకు తమ పోరాటాలు ఆగవన్నారు. ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్ , వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మన్మోహన్ రెండో సారి ప్రధానిగా వైఎస్సార్ కీ రోల్ చెరగని ముద్ర..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మాజీ ప్రధాని మన్మోహన్ కు తెలుగు రాష్ట్రాలతో మంచి అనుబంధం ఉంది మన్మోహన్ రెండో సారి ప్రధాని కావటం వెనుక వైఎస్సార్ కారణమని ఆయనే పలు సందర్భాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలతో చెప్పేవారు.
వైఎస్ తో అనుబంధం:
మన్మోహన్ సింగ్ 2004, 2009 లో వరుసగా రెండు సార్లు ప్రధానిగా ఎన్నికయ్యారు. పదేళ్ల పాటు ప్రధాని పదవిలో కొనసాగారు. 2009 లో ప్రధాని కావటం వెనుక ఏపీకి నాడు సీఎంగా ఉన్న వైఎస్సార్ పాత్ర గురించి పలు సందర్భాల్లో మన్మోహన్ చెప్పిన సందర్భాలు నేతలు గుర్తు చేసుకుంటున్నారు. నాడు కాంగ్రెస్ నుంచి ఉమ్మడి రాష్ట్రంలో 33 మంది ఎంపీలు గెలుపొందారు. వారి గెలుపు వెనుక వైఎస్సార్ కారణమని మన్మోహన్ విశ్వసించారు. అదే విధంగా నాటి రాజకీయ పరిస్థితులను ఒంటరిగా ఎదుర్కొని రాష్ట్రంలో నూ కాంగ్రెస్ ను వైఎస్ అధికారంలోకి తీసుకొచ్చారు. ఒక, సీఎంగా వైఎస్సార్ నాడు ఏపీకి పలు ప్రాజెక్టులను మన్మోహన్ తో చర్చల ద్వారా సాధించారు.

# అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్


**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్ళగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాదరావు నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అదనపు బాధ్యతలను ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాదరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత కాలం వరకు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంచార్జీగా నంద్యాల అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలక్రిష్ణా రెడ్డి వుండేవారు ఆయన స్థానంలో బత్తిని శివ ప్రసాదరావు కు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంచార్జి బాధ్యతలును అప్పగిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. దీనితో బత్తిని శివ ప్రసాదరావు ఆళ్ళగడ్డ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించడంతో ఆయనకు పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# కొత్త సంవత్సరం వేళ.. ప్రజలకు షాకింగ్ న్యూస్.. వేగంగా వ్యాప్తిస్తోన్న ప్రాణాంతక వైరస్..

**ఉదయం న్యూస్**



2024కి వీడ్కోలు పలుకుతూ 2025కి స్వాగతం పలకడానికి యావత్ ప్రపంచం ఎదురు చూస్తోంది. కొత్త సంవత్సరం సంబరాలు జరుపుకుంటున్న ప్రజలకు ఓ షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది . కరోనా కంటే ప్రమాదకరమైన వైరస్ కనుగొనబడింది. నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ప్రజల్లో ఈ వైరస్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే 400 మందికి ఈ వ్యాధి సోకిందని, 30 మంది మరణించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.కరోనా మహమ్మారి తర్వాత, ప్రపంచంలో అనేక తీవ్రమైన వైరస్‌లు పుట్టుకొచ్చాయి. అయితే ఇప్పుడు మరో విచిత్రమైన వైరస్ బయటపడింది. కరోనా వైరస్ ఇప్పటికీ చాలా మందిని భయపెడుతోంది. కోవిడ్ మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు నరకం అనుభవించారు. వైరస్ విజృంభిస్తున్న తరుణంలో చాలా మంది కడుపుకు తిండి కూడా ఇబ్బందులుపడ్డారు. ధనవంతులు, పేదవారు అనే తేడా లేకుండా అందరూ కరోనా కారణంగా చాలా కష్టాలను ఎదుర్కొన్నారు. ఈ ప్రాణాంతక వైరస్ బారిన పడి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నేటికీ, ఆ భయంకరమైన రోజులు మళ్లీ రాకూడదని ప్రతి ఒక్కరూ ప్రార్థిస్తున్నారు.
2024కి వీడ్కోలు పలుకుతూ 2025కి స్వాగతం పలకడానికి యావత్ ప్రపంచం ఎదురు చూస్తోంది. కొత్త సంవత్సరం సంబరాలు జరుపుకుంటున్న ప్రజలకు ఓ షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది . కరోనా కంటే ప్రమాదకరమైన వైరస్ కనుగొనబడింది. నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ప్రజల్లో ఈ వైరస్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అవును.. ఆఫ్రికా దేశమైన ఉగాండాలో 'డింగా డింగా' అనే వైరస్ బయటపడింది. ఇప్పటికే దాదాపు 300 మందికి ఈ వింత వ్యాధి సోకిన్నట్టుగా సమాచారం.
స్థానికంగా ఈ వ్యాధికి 'డింగా డింగా' అని పేరు పెట్టారు. ఈ పేరు ఫన్నీగా అనిపించినప్పటికీ, ఇది చాలా ప్రమాదకరమైనదిగా చెబుతున్నారు.. ఈ ప్రాణాంతక వైరస్ ఎక్కువగా మహిళలు, టీనేజ్ అమ్మాయిలలో కనిపిస్తుంది. ఈ వ్యాధిపై ఐక్యరాజ్యసమితి స్వయంగా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వైరస్ గురించి యావత్ ప్రపంచానికి వార్నింగ్ కూడా ఇచ్చారు. ఈ మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లే.
ఈ అంటు వ్యాధి మనుషుల ద్వారా సంక్రమిస్తుందా లేక జంతువులు, పక్షుల ద్వారా వ్యాపిస్తుందా అనే అంశంపై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ వ్యాధికి మందు కనుగొనే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఉగాండాలో ఈ వైరస్ కరోనా మాదిరిగా విస్తరిస్తోంది. శాస్త్రవేత్తలు ఈ వ్యాధిని డిసీజ్ ఎక్స్ అని పిలుస్తున్నారు. ఈ వ్యాధితో బాధపడేవారికి యాంటీ బయోటిక్స్ ఇస్తారు. రానున్న రోజుల్లో ఈ వ్యాధి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని ఐక్యరాజ్యసమితి సూచించింది.

**ఈ వ్యాధి లక్షణాలు ఏమిటి?**

ఈ వైరస్ సోకిన వారిలో ముందుగా జ్వరం వస్తుంది. శరీరమంతా వణికిపోతోంది. వ్యాధి సోకిన ఉగాండా మహిళలు డ్యాన్స్ చేస్తున్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఈ వైరస్ చాలా ప్రమాదకరమైనదిగా వైద్యులు చెబుతున్నారు. ఇది కూడా కరోనా వంటి శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని నిపుణులు సూచించారు. ఇది అంటువ్యాధి కాబట్టి అందరూ జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

**కాంగోలో మరో వ్యాధి నిర్ధారణ!**

ఉగాండాలో డింగా డింగా వైరస్ ప్రారంభం కాగా, ఆఫ్రికాలోని డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (DRC)లో మరో రకమైన వ్యాధి వెలుగులోకి రావడం సంచలనం సృష్టించింది. ఇది ఎవరికీ అర్థం కాని వైరస్. ఇప్పటికే 400 మందికి ఈ వ్యాధి సోకిందని, 30 మంది మరణించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వ్యాధి సోకిన వారికి జ్వరం, తలనొప్పి, దగ్గు, ముక్కు కారడం, గొంతునొప్పి వంటి సమస్యలు ఉంటాయని చెబుతున్నారు.

# ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారు

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతం చేద్దాంఈనెల 29 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈరబత్తిని అనిల్ కుమార్, విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారు. అలాగే మన పద్మశాలి కుల బాంధవులుతెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంతెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, నాయకులు కూడా హాజరుకానున్నారు. కావున రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులతో పాటు మన పద్మశాలి కుల బాంధవులు అందరూ కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ కోరుచున్నాను.



# ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి

సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరిం చిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

# నిర్దోషిగా బయటకు వస్తా : జానిమాస్టర్



లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు. మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. నాకు తెలిసింది ఒక్కటే విద్య. డాన్స్‌తో మిమల్ని ఎంటర్‌టైన్ చేయడం. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.

# నాకు సీఎం అయ్యే అవకాశం వచ్చింది... కానీ తిరస్కరించా




బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోను సూద్. కరోనా కష్టకాలంలో తన పెద్ద మనసు చాటుకున్న విషయం తెలిసిందే. ఎంతో మందికి తనవంతు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆ సమయంలో నెటిజన్లు సైతం సోనూని దేవుడిలా ట్రీట్ చేశారు. ఈ క్రమంలో సోను సూద్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ఆ ప్రచారంపై సోను సూద్ తాజాగా స్పందించారు. మూవీ ప్రొమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోను సూద్ మాట్లాడుతూ.. కొవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేసినందుకు గానూ తనకు సీఎం, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని తెలిపారు. అయితే, ఆ అభ్యర్థనలను తాను సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పుకొచ్చారు. 'నాకు సీఎం ఆఫర్ వచ్చింది. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎంని చేస్తానని చెప్పారు. జాతీయ నాయకులు నాకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఆ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా' అని ఈ రియల్ హీరో తెలిపారు. ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారని సోను సూద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారు. ఒకటి డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారం కోసం. వాటిలో దేనిపైనా నాకు ఆసక్తి లేదు. ప్రజలకు సాయం చేయడం కోసం రాజకీయాల్లోకి రావాలనుకుంటే.. అది నేను ఇప్పటికే చేస్తున్నాను' అని పేర్కొన్నారు.

# ప్రేక్షకుల ముందుకు వస్తున్న అనగనగా ఒక రాజు

నవీన్ పొలిశెట్టి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ "అనగనగా ఒక రాజు" ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్ విడుదలయువ సంచలనం నవీన్ పొలిశెట్టి మూడు వరుస ఘన విజయాలతో తెలుగునాట ఎంతో పేరు సంపాదించుకున్నారు. అనతికాలంలోనే అన్ని వర్గాల ప్రేక్షకుల మనసు గెలిచిన కథానాయకుడిగా నిలిచారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న యంగ్ స్టార్ లలో నవీన్ ఒకరు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆయన సంవత్సరం పాటు నటనకు దూరమయ్యారు.




ఇప్పుడు పూర్తిగా కోలుకొని, తన నూతన చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు.
సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. నవీన్ పొలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ను నిర్మాతలు ఆవిష్కరించారు. నవీన్ పొలిశెట్టి మాదిరిగానే ఈ వీడియో ఎంతో ప్రత్యేకంగా మరియు పూర్తి వినోదాత్మకంగా ఉంది.
ప్రీ వెడ్డింగ్ వీడియోలో నవీన్ పొలిశెట్టి పోషించిన రాజు పాత్ర తన వివాహానికి సిద్ధమవుతున్నట్లు చూపించారు. రాజు గారి పెళ్ళి అంటే ఎలా ఉండాలి? అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది. ఇక అనంత్ అంబానీ వివాహానికి హాజరైన హాలీవుడ్ ప్రముఖుల ఫోన్ నెంబర్ల కోసం, నవీన్ ఏకంగా ముఖేష్ అంబానీకి ఫోన్ చేసి మాట్లాడినట్లు చూపించడం కడుపుబ్బా నవ్వించింది. అలాగే ప్రీ వెడ్డింగ్ ఫోటోషూట్ సమయంలో వధువుగా మోస్ట్ హ్యాపెనింగ్ నటి మీనాక్షి చౌదరి కనిపించారు. ఈ ఫోటోషూట్ సమయంలో కూడా నవీన్ పోషించిన రాజు పాత్ర నవ్వులు పంచింది.
రాజుగా నవీన్ పొలిశెట్టి మార్క్ హాస్యం, అద్భుతమైన విజువల్స్, సంగీతం ఈ ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్ ని బ్లాక్ బస్టర్ గా మలిచాయి. ముఖ్యంగా నవీన్ కామెడీ టైమింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే, ఫోటోషూట్ సమయంలో మీనాక్షి చౌదరితో నవీన్ కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. వెండితెరపై
ఈ అందమైన జోడి, ప్రేక్షకులను మాయ చేయడం ఖాయమనిపిస్తోంది.
అనగనగా ఒక రాజు చిత్రానికి నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. 2025లో ఈ చిత్రం ప్రేక్షకులను అలరించనుంది. తాజాగా విడుదలైన ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్, ఈ చిత్రంతో నవీన్ పొలిశెట్టి మరో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకోవడం ఖాయమని హామీ ఇస్తుంది.



# పుష్ప-2 రికార్డుల మోత..

డిసెంబరు 4న ప్రీమియర్స్ షో నుంచే ఇండియన్ బాక్సాఫీస్‌పై మొదలైన పుష్పరాజ్ రూల్.. రోజు రోజుకి అత్యధిక కలెక్షన్లతో కొనసాగుతోంది. ఐకాన్ స్టార్ నట విశ్వరూపం బ్రిలియంట్ అండ్ జీనియస్ డైరెక్టర్ సుకుమార్ అత్యద్భుతమైన టేకింగ్..మెస్మరైజింగ్ కథ కథనాలు వెరసి.. పుష్ప-2 ది రూల్ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి, సరికొత్త రికార్డుల మోత.. ఇండియన్ సినీ చరిత్రలో పుష్ప-2 సరికొత్త అధ్యాయం క్రియేట్ చేస్తోంది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప-2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే కంటిన్యూగా వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా 21 రోజుల్లో రూ.1705 కోట్ల రూపాయాలు సాధించి ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ.1700 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది.

**21 రోజుల్లో రూ.1705 కోట్లు కలెక్ట్ చేసిన తొలి భారతీయ చిత్రం ఇండియన్ బ్లాక్‌బస్టర్ 'పుష్ప-2' ఇండియా మొత్తం ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్..కంటిన్యూ**

కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్లు వసూలు చేసిన తొలి భారతీయ చిత్రంగా 'పుష్ప-2' ది రూల్ బాక్సాఫీస్‌పై సరికొత్త అధ్యాయాన్ని క్రియేట్ చేసింది. ప్రతి భాషలో సునామిలా దూసుకపోతున్న పుష్ప-2 ముఖ్యంగా బాలీవుడ్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బాలీవుడ్‌లో ఇప్పటి వరకు రూ. 700 కోట్లకు పైగా కలెక్ట్ చేసి వందేళ్ల బాలీవుడ్ చరిత్రలోనే సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఒక రికార్డు ప్రకటించే లోపే మరొ కొత్త రికార్డును పుష్ప-2 సాధిస్తుండటం యావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమశ్చర్యాలకు గురిచేస్తుంది. రష్మిక మందన్నా నాయికగా నటించిన ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన బాణీలను అందించాడు. కూబా ఫోటోగ్రఫీ సినిమాకు వన్నెతెచ్చింది. ఈ చిత్రం సాధించిన, సాధిస్తున్న వసూళ్లతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా నెంబర్‌వన్ హీరోగా అందరూ కొనియాడుతున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా భారతదేశం గర్వించదగ్గ దర్శకుడిగా టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆయన దర్శకత్వ ప్రతిభకు అంతర్జాతీయంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం'

సంక్రాంతికి వస్తున్నాం'లో
సంక్రాంతి స్పెషల్ సాంగ్ పాడిన విక్టరీ వెంకటేష్ విక్టరీ వెంకటేష్ 'గురు' సినిమాలో తన ఎనర్జిటిక్ వోకల్స్ తో పాడిన జింగిడి జింగిడి సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు మరోసారి సింగర్ గా అలరించబోతున్నారు వెంకటేష్. ఈ సారి, సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానున్న తన మోస్ట్ అవైటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' లోని ట్రాక్‌కి తన వాయిస్‌ని అందిస్తున్నారు.రీసెంట్ గా బిహైండ్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి, హీరో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, నిర్మాత శిరీష్, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ ఎక్స్‌యిటింగ్ డెవలప్మెంట్ ని రివిల్ చేశారు.మొదట్లో ఈ సినిమా స్పెషల్ ఫెస్టివల్ ట్రాక్ కోసం ప్రముఖ బాలీవుడ్ సింగర్‌ని తీసుకురావాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేశారు. అయితే వెంకటేష్ తనకు అలవాటైన చార్మ్ తో ఆ పాటను తానే పాడాలనే కోరికను వ్యక్తం చేశారు. వెంకటేష్ ఉత్సాహంగా అవకాశాన్ని కోరడం, అనిల్ రావిపూడి అంగీకరించడం వీడియోలో ఇంట్రస్టింగ్ గా ప్రజెంట్ చేశారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,